# ECHO OF HIS CALL

ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE (ECHO GROUP)

*India's National Spiritual Newspaper*

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXVII | YEAR OF OUR LORD JESUS CHRIST, AUGUST 2022 | NO. 9


**పరిశుద్ధ గ్రంథము**
**దయతో ఈ వాక్యభాగమును**
**కంఠస్థము చేయండి**
**దేవుని స్తుతించుడి!**
**- కీర్తనలు 107 : 31-41**

31. దేవుని కృపను బట్టియు నరులకు ఆయన చేయు ఆశ్చర్యకార్యములను బట్టియు వారు యెహోవాకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుదురు గాక.

32. జన సమాజములో వారాయనను ఘనపరచుదురుగాక పెద్దల సభలో ఆయనను కీర్తించుదురు గాక.

33. దేశ నివాసుల చెడుతనమును బట్టి

34. ఆయన నదులను అడవిగాను నీటి బుగ్గలను ఎండిన నేలగాను సత్తువగల భూమిని చవిటిపఱ్ఱగాను మార్చెను.

35. అరణ్యమును నీటిమడుగుగాను ఎండిన నేలను ఊటల చోటుగాను ఆయన మార్చి

36. వారు అచ్చట నివాసపురము ఏర్పరచుకొనునట్లును పొలములో విత్తనములు చల్లి ద్రాక్షతోటలు నాటి

37. వాటివలన సస్యఫలసమృద్ధి పొందునట్లును ఆయన ఆకలికొనిన వారిని అచ్చట కాపురముంచెను

38. మరియు ఆయన వారిని ఆశీర్వదింపగా వారు అధికముగా సంతానాభివృద్ధి నొందిరి ఆయన వారి పశువులను తగ్గిపోనియ్యలేదు.

39. వారు బాధవలనను ఇబ్బందివలనను దుఃఖము -వలనను తగ్గిపోయినప్పుడు

40. రాజులను తృణీకరించుచు త్రోవలేని యెడారిలో వారిని తిరుగులాడ జేయువాడు.

41. అట్టి దరిద్రుల బాధను పోగొట్టి వారిని లేవనెత్తెను వాని వంశమును మందవలె వృద్ధిచేసెను.

# నిజమైన దేవుని పిల్లలయొక్క లక్షణాలు!

## THE IDENTITIES OF TRUE CHILDREN OF GOD!


Pr. S. Sam Selva Raj


మరియు దేవుడు నీవు ఈ దేశమును స్వతంత్రించుకొనునట్లు దాని నీకిచ్చుటకు కల్దీయుల ఊరను పట్టణములోనుండి నిన్ను ఇవతలకు తీసికొని వచ్చిన యెహోవాను నేనే అని చెప్పినప్పుడు అతడు ప్రభువైన యెహోవా, నేను దీని స్వతంత్రించు కొనెదనని నాకెట్లు తెలియుననగా ఆయన మూడేండ్ల పెయ్యను మూడేండ్ల మేకను మూడేండ్ల పొట్టేలును ఒక తెల్ల గువ్వను ఒక పావురపు పిల్లను నా యొద్దకు తెమ్మని అతనితో చెప్పెను. అతడు అవన్నియు తీసికొని వాటిని నడుమకు ఖండించి దేని ఖండమును దాని ఖండమునకు ఎదురుగా నుంచెను, పక్షులను అతడు ఖండింపలేదు. గద్దలు ఆ కళేబరముల మీద వాలినప్పుడు అబ్రాము వాటిని తోలివేసెను. ప్రొద్దుగ్రుంక బోయినప్పుడు అబ్రాహామునకు గాఢనిద్రపట్టెను. భయంకరమైన కటికచీకటి అతని కమ్మగా ఆయన నీ సంతతివారు తమది కాని పరదేశమందు నివసించి ఆ దేశపువారికి దాసులుగా నుందురు. వారు నాలుగువందల యేండ్లు వీరిని శ్రమ పెట్టుదురు, వీరు ఎవరికి దాసులవుదురో ఆ జనమునకు నేనే తీర్పు తీర్చుదును. తరువాత వారు మిక్కిలి ఆస్తితో బయలుదేరి వచ్చెదరు ( ఆదికాండము 15:7-14).

అబ్రాహాము దేవుని నమ్మెను అది అతనికి నీతిగా యెంచబడెను (గలతీ... 3:6). అబ్రాహామునకు దేవునిచేత చేయబడిన వాగ్దానము అతని సంతానమునకు 430 సంవత్సరముల తరువాత నెరవేర్చబడినది. వాగ్దానము చేసినవాడు నమ్మదగినవాడు గనుక అది ఖచ్చితముగా నెరవేర్చబడుతుంది. కాబట్టి మనము ప్రభువునందు విశ్వాసముంచినప్పుడు అది నీతిగా ఎంచబడుతుంది.

## దేవుడు మనలనుండి ఏమి కోరుకొనుచున్నాడు?

దేవుడు మనలను తీసుకొని వచ్చే విధముగా ఆశీర్వదించుటకు కోరుకుంటాడు అందుకుగాను ఆయన మనలనుండి విశ్వాసమును మరియు విధేయతను నిరీక్షిస్తాడు. దేవుని నిరీక్షణను అర్థము చేసుకోవటము వర్ణించలేనిది. ఆహా, దేవుని బుద్ధి జ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరము, ఆయన తీర్పులు శోధింపనెంతో అశక్యములు, ఆయన మార్గములెంతో అగమ్యములు. ప్రభువు మనస్సును ఎరిగినవాడెవడు? ఆయనకు ఆలోచన చెప్పినవాడెవడు? ముందుగా ఆయనకిచ్చి, ప్రతిఫలము పొందగలవాడెవడు? ఆయన మూలమునను ఆయన ద్వారాను ఆయన నిమిత్తమును సమస్తము కలిగియున్నవి. యుగములవరకు ఆయనకు మహిమ కలుగునుగాక. ఆమేన్.

ప్రవక్తయైన ఏలీయా ఒక చిన్న రొట్టెకొరకు ఎదురుచూచాడు, అయితే సారెపతువద్ద ఉన్న విధవరాలు కరవు ముగించబడువరకు మూడు సంవత్సరముల ఆరు నెలలు పూర్తిగా రొట్టెను పొందుకున్నది ( 1 రాజులు 17:16-18).


...... తరువాయి భాగము 3వ పేజిలో

# ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## from your dearly beloved brother...



ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు
మరణము వరకు ఆయన మనలను నడిపించును
(కీర్తనలు 48 : 14).



**మా మిషన్ విధానము**

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.


**CHIEF EDITOR**
Angeline Selvakumari Henry, M.A., M.Ed.

**MANAGING EDITOR**
Pastor Alex Samson Sam, B.Th., M.Div.

**ADMINISTRATION**
Bro. N. Prakasam, M.A., General Manager

**EDITORIAL BOARD**
Sis. Jesy Veena Sam
Sis. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Rev. Dr. K.R. Rajasekaran
Dr. A. Richard Samuel, M.A., Ph.D.



**EDITOR, PUBLISHER & PRINTER**
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 95661 31858

**E.mail ID**
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

**WEBSITES**
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com

**YOUTUBE CHANNEL**
Echo of His Call


ప్రియమైన స్నేహితులారా,

లోకరక్షకుడు మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క ఆశ్చర్యకరమైన నామములో మీకు శుభములు తెలియజేయుచున్నాను.

ప్రతిధ్వనించుపిలుపు పరిచర్యలపైన ఆయనయొక్క అత్యధికమైన ఆశీర్వాదములను బట్టి మేము దేవునికి కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము మరియు ఆయన మందిరము యొక్క సమృద్ధివలన మీరు సంతృప్తి పరచబడాలని మేము మీ కొరకు ప్రార్థన చేయుచున్నాము (కీర్తనలు 36 : 8).

మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క సంపూర్ణమైన కృప మరియు కనికరముచేత, మేము మా పరిచర్యలో 54వ సంవత్సరములోనికి ప్రవేశించుచున్నాము. గడచిన సంవత్సరముల పరిచర్య కాలములో ఆయన నమ్మకత్వము మరియు వాత్సల్యమును బట్టి మేము దేవునికి కృతజ్ఞతాస్తుతులు మరియు వందనములు చెల్లించుచున్నాము. ఈ ప్రాముఖ్యమైన సమయమున మేము మర్యాదపూర్వకముగా ప్రపంచవ్యాప్తముగా ఉన్న మా స్నేహితులు మరియు భాగస్వాములు అనగా మమ్ములను ప్రేమించుచు, ప్రార్థించుచు, సహకరించుచు మరియు కష్ట మరియు సుఖ సమయములలో మాతో నిలిచిన వారిని జ్ఞాపకము చేసుకొనుచు మరియు గుర్తించుచు ఉన్నాము. మీ ప్రేమ మరియు దయ మా పట్ల లేకుండినట్లయితే, మేము పరిచర్యలో ఈ స్థానమునకు వచ్చి యుండేవారము కాము అని మేము నిశ్చయముగా ఎరుగుదుము.

ప్రభువునందు మహిమలో ఉండుటకు ఈ లోకమును విడిచిన మా గత సహకారులందరిని మేము కృతజ్ఞతతో జ్ఞాపకము చేసుకొనుచున్నాము. వారెవరనగా సహోదరులు. జి. కమలరత్నమ్ ఐ.ఎ.యస్, సహోదరుడు. వాలర్ డాసన్, సహోదరుడు. యస్. సి. బకిల్, సహోదరుడు. జె. ఆర్. సౌందరరాజ్, సహోదరుడు. జెయకుమార్ మహరాజ్, సహోదరుడు. డి.డబ్ల్యు. దేవకాంతన్, బ్రదర్. ఆర్. ఇ. జెయరాజ్, సహోదరుడు. జి. జెయానంద పాల్‌మనీ మరియు సహోదరుడు. మాన్యుయేల్ యమ్. పాల్‌రాజ్. వీరందరు మా పరిచర్యలో గొప్ప సహాయకులుగా ఉండేవారు.

భారతదేశమంతట మరియు ఇరుగుపొరుగు దేశాలలో అనేక సంఘములను స్థాపించి మా పరిచర్యను విస్తరింపజేయాలని మేము ప్రణాళికను కలిగియున్నాము. ఈ 54వ సంవత్సరములోని మా దర్శనము నెరవేర్చబడునట్లు మీరు ప్రార్థించాలని మేము మిమ్ములను వేడుకొనుచున్నాము.

కోవిడ్-19 లాక్‌డౌన్ కారణమున గత కొన్ని దినములలో మేము ఆశించిన తగినంత అభివృద్ధిని చేయలేకపోయాము. పరిశుద్ధాత్మ కుమ్మరింపుచేత దుర్గములను పడద్రోయు విధముగా ఆసక్తికరమైన ప్రార్థనలు చేయుటకు ఇది సరియైన సమయము.

నేపాల్, బంగ్లాదేశ్, పాకిస్థాన్ మరియు శ్రీలంక దేశాల ప్రజలను చేరుటకు ఉత్తమమైన అవకాశములు తెరువబడునట్లు మీరు ఆసక్తితో ప్రార్థన చేయాలని కోరుకొనుచున్నాము. పలురకములైన కష్టములున్నప్పటికి, మన దేవుడు సింహాసనము మీద ఉండి సమస్తమును తన స్వాధీనములో ఉంచుకొనియున్నాడు.

మీ ఆత్మ వర్ధిల్లుచున్న ప్రకారము మీరు అన్ని విషయములలోను వర్ధిల్లుచు సౌఖ్యముగా ఉండవలెనని ప్రార్థించుచున్నాను ( 3 యోహాను 2). దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక.

క్రీస్తుయేసునందు మీ సేవకులు,


**పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అలెక్స్ శ్యాంసన్ శ్యామ్**

(+91) 98412 71858 / 98410 71858, E.mail : samselvaraj333@gmail.com



Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) BIBLECOR - Postal Courses (3 languages) Online Courses Theological Correspondence Courses (2 languages) Church Planting Nehemiah Bible Colleges Gospel Printing Press Great Commission Partners St. Paul's Matriculation School Crusades Community Development

1వ పేజి తరువాయి భాగము.

మన ఆదాయము కొద్దిగా ఉన్నప్పటికి, దేవుడు మనలను అధికముగా ఆశీర్వదించుటకు కొంత భాగము మనము ఇవ్వాలని కోరుకొనుచున్నాడు. దేవుని పిల్లలమైన మన ఆశీర్వాదము కొరకు, మన ఆదాయములో నుండి పదియవభాగమును మనము హాజరగుచున్న సంఘమునకు తీసుకొని రావాలని ఆయన కోరుకొనుచున్నాడు. నా మందిరములో ఆహారముండునట్లు పదియవభాగమంతయు మీరు నా మందిరపు నిధిలోనికి తీసికొనిరండి, దీని చేసి మీరు నన్ను శోధించినయెడల నేను ఆకాశపువాకిండ్లను విప్పి, పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదనని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు (మలాకీ 3:10).

అన్నివైపులనుండి మీరు అణగద్రొక్కబడుటచేత, మీ జీవితము తీవ్రమైన యుద్ధరంగముగా కనిపించవచ్చును, ఒకవేళ మీరు విడుదల కొరకు ఎదురుచూచుచు ఉండవచ్చును. ధైర్యము తెచ్చుకొనుము, దేవుడు మీ ప్రక్కన ఉన్నాడు. మీ గుర్తింపుతో మీరు తికమక పడినట్లయితే దేవుడు పనిచేయడు. మనము ఏమి చేయాలి?

## 1. మన స్థానములను మనము కాపాడు కోవాలి

మనము ఈ లోకములో ఉన్నప్పటికి దేవుని పిల్లలుగా మనము ఈ లోకానికి సంబంధించినవారము కాము. మన పౌరసత్వము పరలోకములో ఉన్నది (ఫిలిప్పీ...3:20). క్రీస్తుయేసునందు మనలను ఆయనతో కూడ లేపి, పరలోకమందు ఆయనతో కూడ కూర్చుండబెట్టెను (ఎఫెసీ... 2:7). కొన్నిసార్లు మనము యేసునందు కలిగియున్న గంభీర స్థానములను మరచి దీనముగా ప్రవర్తిస్తాము.

ఉదాహరణగా క్రిందిదానిని మనము తీసుకొందాము. అధికారియొక్క కార్యాలయము ప్రధాన కార్యాలయములో ఏర్పాటుచేయబడియుంటుంది, అక్కడనుండియే అతడు తన కార్యమును చేయును. అనేక దేశములకు ప్రయాణము చేయు కారణమున అతడు ఎల్లప్పుడు అక్కడ ఉండడు. అతడు మరొక దేశమును దర్శించవచ్చును, అయినప్పటికి అతని పౌరస్థితి మరియు కార్యాలయము మార్పుచెందదు. అతడు ఏమైయున్నాడో అదే స్థితిలో ఉంటాడు మరియు అతని దేశమునకు మాత్రమే సంబంధించినవాడుగా ఉంటాడు. అదేవిధముగా, దేవుని పిల్లలు ఈ లోకములో ఏదో ఒక దేశానికి చెందినవారుగా ఉంటారు, అయితే వారు పరలోకమునకు చెందినవారు. వారు ఈ లోకమునకు చెందినవారు కారు. మనము పరదేశులము మరియు యాత్రికులము ఈ లోకములో మరియు కొంతకాలము మాత్రమే జీవించుటకు అనుమతించబడ్డాము. మా దినములు నీడ యంత అస్థిరము (1వ దినవృ...... 29:15) నేను భూమిమీద పరదేశినై యున్నాను అని కీర్తనాకారుడు చెప్పుచున్నాడు (కీర్తనలు 119 : 19) యాత్రికుడనైన నేను నా బసలో పాటలు పాడుటకు నీ కట్టడలు హేతువులాయెను (కీర్తనలు 119:54) అపొస్తలుడైన పేతురు సెలవిచ్చునదేమనగా, మనము ఏర్పరచబడిన యాత్రికులము (1వ పేతురు 1 :1,2).

పైన చెప్పబడిన సత్యమును మన మనస్సులో ఉంచుకొని ఈ లోకములో జీవించుటకు మనము పిలువబడ్డాము. అంతేకాకుండ, పరలోకములో మన ధనమును కూర్చుకోవాలి అని మనకు చెప్పబడినది (మత్తయి 6:19,20). మనము ఈ లోకములోని ఏ దేశములోనైనను జీవించుచు ఉండవచ్చును, ఏ భాషయైనను మాట్లాడుతు ఉండవచ్చును. అయితే మన మనస్సులో పెట్టుకోవలసినది ఏమిటనగా మనము దేవుని రాజ్యమునకు సంబంధించిన వారము అని. ఏది ఏమైనా, మనము ఎక్కడైతే నివసించబోవుచున్నామో అక్కడి సంస్కృతిని మరియు అలవాట్లను దత్తత తీసుకోవలసిన వారమై యున్నాము. ప్రతిదానిని బట్టి దేవుని స్తుతించుడి మరియు ఒకరిపట్ల ఒకరు భక్తి కలిగి జీవించండి. బైబిల్ దానిని క్రింది విధముగా వివరించుచున్నది, మన ప్రభువైన యేసుక్రీస్తు పేరట సమస్తమును గూర్చి తండ్రియైన దేవునికి ఎల్లప్పుడును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు, క్రీస్తునందలి భయముతో ఒకనికొకడు లోబడియుండుడి. స్త్రీలారా, ప్రభువునకువలె మీ స్వంత పురుషులకు లోబడియుండుడి (ఎఫెసీ.. 5:20-22). భర్తలారా, మీ భార్యలను ప్రేమించుడి (ఎఫెసీ.... 5 : 25,28).

మన జీవితములో అన్ని భాగాలలో, ప్రభువునకు నేను పరిశుద్ధముగా ఉన్నాను అని వ్రాసుకోవాలి. ఆ దినమున గుఱ్ఱములయొక్క కళ్లెములమీద యెహోవాకు ప్రతిష్ఠితము అను మాట వ్రాయబడును..... (జెకర్యా 14:20). ఇశ్రాయేలు యెహోవాకు ప్రతిష్ఠితజనమును, ఆయన రాబడికి ప్రథమ ఫలమును ఆయెను (యిర్మీయా 2 : 3). వీరు స్త్రీ సాంగత్యమున అపవిత్రులు కానివారును, స్త్రీ సాంగత్యము ఎరుగని వారునైయుండి, గొఱ్ఱెపిల్ల ఎక్కడికి పోవునో అక్కడికెల్ల ఆయనను వెంబడింతురు, వీరు దేవుని కొరకును గొఱ్ఱెపిల్లకొరకును ప్రథమఫలముగా ఉండుటకై మనుష్యులలో నుండి కొనబడినవారు ( ప్రకటన... 14:4).

మన పౌరసత్వము మన ప్రవర్తనంతటిలో కనిపించాలి. అన్ని జాగ్రత్తలతో మనము దానిని కాపాడుకోవాలి. ఇతరులు తప్పులు చేస్తున్నట్లు నేనెందుకు తప్పులు చేయకూడదు? అని కొన్ని సార్లు మనము ప్రశ్నించుకోవచ్చును. ఇతరులు చేసినట్లు నేను చేయకపోతే నేను ఏ విధముగా ఈ లోకములో జీవించుదును? అటువంటి పరిస్థితులలో, ఇతరులు చేసినప్పటికి నేను చేయకూడదు అన్న నిర్ణయమును మనము తీసుకోవాలి. నా సేవకుడైన రెవరెండ్. సుందరమ్ ఈ విధముగా చెప్పుచుండెడివాడు, ఇతరులు చేయవచ్చును, అయితే నేను చేయకూడదు.

కాబట్టి, అన్ని పరిస్థితులలో, మనము ఒక ప్రత్యేకమైన జీవితమును జీవించాలి. వారి ఆత్మ సంబంధమైన జీవితము మరియు లోకసంబంధమైన ఉద్యోగములు మరియు వృత్తులకు ఎటువంటి సంబంధము లేదని కొంతమంది క్రైస్తవులు చెప్పుదురు. వారి సంతోషము, ప్రేమ మరియు సత్యము సంఘములో దొరకునట్లుగా వారు పని చేసే స్థలములలో దొరకవు. వ్యాపారము చేస్తు కొందరు ప్రభువు పనిని చేయుచుందురు. వారు చాలా అరుదుగా వ్యాపారములో సత్యమును అనుసరించుదురు. పనిచేయువారు, ఇతరులవలెనె వీరు కూడ వీరి వ్యాపారమును కొనసాగించుదురు, అనేకులు అపనమ్మకస్థులు. వారు ఇతరులను మోసముచేయుదురు, వ్యాపార తంత్రములను ఉపయోగించుదురు మరియు ఈ తంత్రములను ప్రభువు పనిలో కూడ ఉపయోగించుదురు మరియు వారిని ఆత్మ సంబంధముగా పోషించుచున్న వారి కాపరుల విషయములో కూడ ఈ విధముగా చేయుదురు. వారు కౌన్సిలింగ్ చేయబడిన తరువాత, వారు చెప్పునదేమనగా, పరిచర్య మరియు వ్యాపారము వేరు వేరు అని చెప్పుదురు. ఈ ఆలోచన పూర్తిగా సరియైనది కాదు. నిజమైన దేవుని సేవకుడివలె దేవుని పిల్లలు వారి జీవితములోని అన్ని భాగములలో పరిశుద్ధతను కాపాడుకోవాలి. మా పరిచర్య నిందింపబడకుండు నిమిత్తము ఏ విషయములోనైనను అభ్యంతరమేమియు కలుగజేయటము లేదు (2వ కొరింథీ... 6:3).

### ఒక అనుభవము

ఒకసారి పేరుగాంచిన దేవుని సేవకుడిని నేను దర్శించాను, అతడు ప్రభువు పనిని మరియు సంగీత సాధనముల వ్యాపారమును (కొనుట మరియు అమ్ముట) చేయుచుండెడివాడు. ఒక వాద్య పరికరము నాకు కావలసియుండి నేను అతడిని అడిగాను. ఆ వాద్య పరికరమును నాకు చూపించుటకు, అతడు నాతో చెప్పినదేమనగా, ఆ వాద్య పరికరము ప్రపంచములో ఉన్నటువంటి ఒక ఉత్తమమైన కంపెనీలో తయారుచేయబడినది. నేను దానికి తగిన వెలను చెల్లించాను మరియు సంపాదించుకున్నాను. దురదృష్టవశాత్తు, ఒక వారములోపలనే పరిచర్య కొరకు నేను డబ్బును అవసరత కలిగియున్నాను. కాబట్టి, నేను నూతనముగా కొనుగోలు చేసిన వాద్య పరికరమును తీసుకొన్నాను మరియు అతనికి నా స్థితిని మరియు దానిని అమ్ముటను గురించి చెప్పాను. వెంటనే, అతడు నాతో, దీనిని ఎవరు తీసుకుంటారు? ఉత్పత్తులు ఇప్పుడు మార్కెటులో లేవు. వారు వారి ఫ్యాక్టరీని సంవత్సరముల క్రిందటనే మూసివేశారు. ఇది మంచిదైన సాధనము కాదు. ఇది అమ్మే వస్తువు కాదు అని చెప్పాడు.

దానిని ఇంటికి తీసుకొనిపొమ్మని నాతో చెప్పాడు. ప్రియమైన దేవుని పిల్లలారా, మనము ఈ విధముగా ఉండకూడదు. మనము దేవుని పిల్లలుగా ఉన్న స్థితిలోనుండి దిగజారకూడదు. పలురకములైన వృత్తులలో పనిచేయు క్రైస్తవులు చాలా జాగ్రత్తగా ఉండాలి మరియు అన్ని విషయములలో, అన్ని సమయములలో వారి స్థాయిలను వారు కాపాడుకోవాలి.

లోకప్రజలతో విశ్వాసులు కలువకూడదు మరియు మత్తును సేవించుటలో, నాట్యమును చేయుటలో, లంచము తీసుకొనుటలో, మత్తు పదార్థములను అమ్ముట మరియు వ్యాపారపు చెడు పద్ధతులలో సంతోషించుట అను మొదలగువాటినుండి దూరముగా ఉండాలి.

**మరొక అనుభవము.**

ఒకసారి నా స్నేహితులలో ఒకరిని పేరుగాంచిన వైద్యుని దగ్గరకు తీసుకొని వెళ్లాను. మేమిద్దరము అతని గదిలోనికి వెళ్లాము. వైద్య పరికములు అధిక సంఖ్యలో అక్కడ ఉంచబడ్డాయి. అయితే ఆ గదిలో కుర్చీ ఖాళీగా ఉన్నది. మేము లోపలికి వెళ్లినప్పుడు కొంతమంది చాటింగ్ చేస్తు నవ్వుచు ఉండుటను మేము గుర్తించాము. అక్కడ ఒక వ్యక్తిని మేము పలకరించి నా స్నేహితుని యొక్క సమస్యను వివరించుటకు ప్రారంభము చేశాను, అతడు వైద్యుడు అనుకొని అతనితో విషయాలు పంచుకున్నాను. వెంటనే అతడు మరొక వ్యక్తిని కలువమని చెప్పాడు. మా మర్యాద చేరవలసిన వ్యక్తికి చేరలేదు! ప్రభువు కృపతో మనకిచ్చిన స్థాయిని అన్ని విధములైన గౌరవముతో కాపాడుకోవాలి. మనము దానిని తక్కువ చేయకూడదు. అందువలన సహోదరులారా, మీ పిలుపును ఏర్పాటును నిశ్చయము చేసికొనుటకు మరి జాగ్రత్తపడుడి. మీరిట్టి క్రియలు చేయువారైతే ఎప్పుడును తొట్రిల్లరు. ఆలాగున మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు యొక్క నిత్య రాజ్యములో ప్రవేశము మీకు సమృద్ధిగా అనుగ్రహింపబడును ( 2 పేతురు 1:10,11).

ప్రభువు మనకిచ్చిన స్థితులను దేవుని పిల్లలమైన మనము అన్ని సమయములలో గౌరవముగా కాపాడుకోవాలి. వారి బాధ్యతలను నెరవేర్చుటకు విశ్వాసులు చాలా జాగ్రత్త తీసుకోవలసి యున్నది. ఈ లోకములో దేవుని పిల్లలు అత్యధికముగా హెచ్చింపబడినవారు. వారు ఈ లోకములో జీవించుచున్నప్పటికి, వారు కోరుకొను గమ్యస్థానము దేవుని రాజ్యము.

## 2. రక్షణ వస్త్రము

శృంగారమైనపాగా ధరించుకొనిన పెండ్లి కుమారుని రీతిగాను ఆభరణములతో అలంకరించుకొనిన పెండ్లి కుమార్తె రీతి గాను ఆయన రక్షణవస్త్రములను నాకు ధరింపజేసియున్నాడు నీతి అను పైబట్టను నాకు ధరింపజేసి యున్నాడు కాగా యెహోవానుబట్టి మహానందముతో నేను ఆనందించుచున్నాను నా దేవునిబట్టి నా ఆత్మ ఉల్లసించుచున్నది (యెషయా 61:10).

వస్త్రము మనిషికి ఒక విలువను తీసుకొని వస్తుంది. వైద్యశాలలో, వైద్యులు మరియు పారా మెడికల్ ఉద్యోగస్థులకు వారు చేయు వృత్తి ప్రకారముగా వారికి సరిపోవు వస్త్రములు ఇవ్వబడతాయి. ఈ విధముగా కాపలాదారునికి, శానిటరీ పనివారికి, నర్సులకు మరియు వైద్యులకు ఇవ్వబడతాయి. వారి వస్త్రము వారి పనిని తెలియజేస్తుంది.

అదేవిధముగా, యేసుక్రీస్తు రక్తముచేత కడుగబడిన ప్రజలందరికి రక్షణ అను వస్త్రము ఇవ్వబడినది. కావున మునుపటి ప్రవర్తన విషయములోనైతే, మోసకరమైన దురాశలవలన చెడిపోవు మీ ప్రాచీన స్వభావమును వదలుకొని మీ చిత్తవృత్తియందు నూతన పరచబడినవారై, నీతియు యథార్థమైన భక్తియుగలవారై, దేవుని పోలికగా సృష్టింపబడిన నవీన స్వభావమును ధరించుకొనవలెను ( ఎఫెసీ... 4:22-24).

కొంతమంది ప్రజలు మనకు తెలియకపోవచ్చును, అయితే వారు రక్షింపబడినవారైతే, వారిలో దైవస్వభావమును మనము గమనించగలము మరియు రక్షణ సంతోషమును గమనించగలము. మన సంఘములలోనే కాకుండ మనము పనిచేయు స్థలములలో, మార్కెట్ స్థలములలో మరియు ఇతర ప్రదేశములలో ఇతరులు మనలను దేవుని పిల్లలుగా గుర్తించగలిగినట్లయితే, ప్రభువు ఆశీర్వాదము మనతో కూడ ఉంటుంది.

ఈ దినములలో విశ్వాసులు కూడ ప్రభువు, దేవుడు, రక్షణ, ప్రార్థన అను మాటలను ఇతరుల మధ్యలో ఉపయోగించుకొనుటకు ఇష్టపడటము లేదు. సంఘముగా కూడుకోవడానికి వెళ్లునప్పుడు బైబిల్‌ను తీసుకొనిపోవుటకు కొందరు సిగ్గుపడుచున్నారు. బైబిల్‌ను మోయు చేతులు మరియు ప్రభువు సన్నిధిలో ప్రార్థనలో మోకరించు పాదములు జీవితములో ఎప్పటికి విఫలము కావు.

ఒకసారి నేను నా కుటుంబముతో కలసి హెూటల్‌కు వెళ్లాను. తినడానికి ముందు, మేము దేవుని ఇచ్చిన దినము మరియు ఆహారమును బట్టి స్తుతించుటకొరకు ప్రార్థన చేశాము.

...... తరువాయి భాగము 6వ పేజిలో

नहेम्याह बाइबल कॉलेज
रेसिडेन्शल कॉलेज, चेन्नई।
माध्यम: हिन्दी
सदस्यता के लिए पंजीकृत उम्मीदवार - ATA
सुविख्यात अंतर्राष्ट्रीय मसीही अगुवे तथा पिछले 53 वर्षों से सेवारत वरिष्ठ पासवान
सर्टिफिकेट इन थियोलॉजी – 1 साल
डिप्लोमा ऑफ थियोलॉजी – 2 साल
योग्यता 10 वी या अधिक
जल्दी करें!
Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org
★ ऑनलाइन कक्षाएं उपलब्ध हैं ★

GREAT COMMISSION PARTNERS

ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## జూలై 19 2022 నుండి ఆగష్టు 18 2022 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## దేవుడు తన పనిలో ఉన్నాడు!

### స్తుతించుట కొరకు విషయాలు

| | |
|---|---|
| ఆగష్టు 19 : | మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల యొక్క విధ్యార్థులు 10వ తరగతిలో నూటికి నూరు శాతము మార్కులు సంపాదించుకు -న్నందుకు దేవుని స్తుతించుడి. |
| ఆగష్టు 20 : | మా ప్రతిధ్వనించు పిలుపు యొక్క ఉపసంపాదకులు మరియు వారి కుటుంబములను బట్టి దేవుని స్తుతించుడి. |
| ఆగష్టు 21 : | మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘముల కాపరులు మరియు పెద్దలను బట్టి దేవుని స్తుతించుడి. |
| ఆగష్టు 22 : | మా సువార్త ముద్రణా యంత్రము శక్తివంతమైన పనివారితో నిరంతరము పనిచేయుచున్నందుకు దేవుని స్తుతించుడి. |
| ఆగష్టు 23 : | మా సువార్త ముద్రణాయంత్రమునందు ప్రతిధ్వనించు పిలుపుయొక్క మాసపత్రికను 16 భాషలలో ముద్రించి పలు ప్రదేశములకు పంపించబడుచున్నందుకు దేవుని స్తుతించుడి. |
| ఆగష్టు 24 : | మా మిషనరీలు మరియు వారి కుటుంబములు చేయుచున్న పనిని బట్టి దేవుని స్తుతించుడి. |
| ఆగష్టు 25 : | మా ప్రధాన సంఘము మరియు శాఖలలో జరుగుచున్న మా ఆదివారపు కార్యక్రమములు మరియు అక్కడ జరుగుచున్న వాక్య పరిచర్యను బట్టి దేవుని స్తుతించుడి. |
| ఆగష్టు 26 : | మా సంఘములకు నూతన సభ్యులు చేరుచున్నందును బట్టి దేవుని స్తుతించుడి. |
| ఆగష్టు 27 : | మా సహకారులను దేవుడు ఆశీర్వదించుచున్నందుకు ఆయనను స్తుతించుడి. |
| ఆగష్టు 28 : | మా సీనియర్ పాస్టర్ మరియు అతని కుటుంబము పట్ల దేవుడు తీసుకొనుచున్న జాగ్రత్తను బట్టి ఆయనను స్తుతించుడి. |
| ఆగష్టు 29 : | మా ఉపసంపాదకులు మరియు వారి సహకారమును బట్టి దేవుని స్తుతించుడి. |
| ఆగష్టు 30 : | మా నెహెమ్యా బైబిల్ కళాశాలకై వచ్చుచున్న నూతన విధ్యార్థులను బట్టి దేవుని స్తుతించుడి. |
| ఆగష్టు 31 : | గత నెలలో మా అక్కఱలను దేవుడు తీర్చినందుకు ఆయనను స్తుతించుడి. |
| సెప్టెంబర్ 01 : | మా సెయింట్ పాల్ మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాల మరియు కరస్పాండెన్స్ కోర్సులను బట్టి దేవుని స్తుతించుడి. |
| సెప్టెంబర్ 02 : | మిషన్ పనివారియొక్క గొప్ప సమర్పణను బట్టి దేవుని స్తుతించుడి. |
| సెప్టెంబర్ 03 : | సెయింట్ పాల్ మెట్రిక్యులేషన్ పాఠశాల నూతన అడ్మిషన్లను బట్టి దేవుని స్తుతించుడి. దయచేసి వీటి కొరకు ప్రార్థించుము. |

### ప్రార్థించుటకొరకు విషయాలు

| | |
|---|---|
| సెప్టెంబర్ 04 : | మా పరిచర్య కార్యక్రమములు మరియు విస్తరణల కొరకు ప్రార్థించుము. |
| సెప్టెంబర్ 05 : | పరిచర్య కార్యక్రమములలో మా భాగస్వాములు మరియు మా ప్రతిధ్వనించు పిలుపు రాష్ట్ర కో - ఆర్డినేటర్లను బట్టి ప్రార్థించుము. |
| సెప్టెంబర్ 06 : | మా పరిచర్య విస్తరణ మరియు ప్రపంచమంత సువార్త విస్తరణకొరకు ప్రార్థించుము. |
| సెప్టెంబర్ 07 : | భారతదేశములో సువార్త అందని ప్రదేశములను సువార్త ద్వార చేరుట కొరకు ప్రార్థించుము. |
| సెప్టెంబర్ 08 : | అన్ని దేశముల మధ్యలో ఐక్యత మరియు సమాధానము కొరకు ప్రార్థించుము. |
| సెప్టెంబర్ 09 : | మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘముల సభ్యులందరి ప్రయోజనము కొరకు ప్రార్థించుము. |
| సెప్టెంబర్ 10 : | ప్రపంచమంతట ఉన్న స్త్రీ మరియు పిల్లల సంరక్షణ కొరకై ప్రార్థించుము. |
| సెప్టెంబర్ 11 : | మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అతని కుటుంబ సభ్యులందరు సమస్త విధములైన కీడులనుండి తప్పించబడునట్లు ప్రార్థించుము. |
| సెప్టెంబర్ 12 : | మా ఉద్యోగస్థులు మరియు ముద్రించువారిని క్షేమముగాను మరియు ఆరోగ్యమను వారు పనిచేసే సమయములలో దేవుడు కాపాడులాగున ప్రార్థించుము. |
| సెప్టెంబర్ 13 : | మా నెహెమ్యా బైబిల్ కళాశాలలకు నూతన విధ్యార్థులను అనుగ్రహించునట్లు ప్రార్థించుము. |
| సెప్టెంబర్ 14 : | మద్యమునకు బానిసయైన మరియు చెడు పనులు చేయుచున్నవారు మారుమనస్సు పొందునట్లు ప్రార్థించుము. |
| సెప్టెంబర్ 15 : | 2022 -2023వ అకాడమిక్ సంవత్సరమునకుగాను మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలకు నూతన అడ్మిషన్లు వచ్చునట్లు ప్రార్థించుము. |
| సెప్టెంబర్ 16 : | దేవుడు ఈ నెలలో మా అక్కఱలను తీర్చునట్లు ప్రార్థించుము. |
| సెప్టెంబర్ 17 : | ప్రపంచమంతట ఉన్న క్రైస్తవులందరి మధ్య సంతోషము మరియు సమాధానము ఉండునట్లు ప్రార్థించుము. |
| సెప్టెంబర్ 18 : | మా రాష్ట్ర కో- ఆర్డినేటర్లు మరియు వారి కుటుంబముల క్షేమము కొరకు ప్రార్థించుము. |

4వ పేజి తరువాయి భాగము..

మేము ప్రార్థన ముగించు సమయానికి, మాకు దగ్గర కూర్చొనియున్న కొంతమంది క్రైస్తవులు మమ్ములను చూచి ఎగతాళిగా నవ్వారు. వారి చూపు మరియు కార్యములు మాకు ఏ విధముగా అనిపించాయి అనగా ఇప్పుడు కూడ ఈ విధమైన మనుష్యులు ఉన్నారా అని ఆలోచించినట్లు అనిపించాయి. దానిని మనము విడిచిపెడదాము.

అన్ని స్థలములలో మరియు అన్ని పరిస్థితులలో, దేవుని పిల్లలుగా ఈ లక్షణాలను మనము కలిగియుండుటకు వాటిని సంపాదించుకోవాలి. మనలను చూచు వారు మనము రక్షింపబడ్డామని గ్రహించగలగాలి. మన సంస్కృతి మరియు అలవాట్ల వలన ఒకడు మనలను మీరు క్రైస్తవులా? మీరు రక్షింపబడిన స్త్రీ, పురుషులా? ఆ విధముగా ప్రజలు గుర్తించే విధముగా మనము కనిపించాలి మరియు ఆ విధముగా మనము వస్త్రములను ధరించాలి. మన ముఖము మన హృదయమును తెలియ జేయాలి.

ఒకసారి నేను మిషన్ ప్రయాణములో కెనడాకు వెళ్ళాను. సంపూర్ణమైన దైవజనుడు అతడు నడిపించుచున్న సంఘములో పరిచర్యను చేయుమని నన్ను అడిగాడు. అతడు ఎంతో దయగలవాడు. నేను అతనిలో దేవుని రూపమును చూడగలిగాను. సాయంకాలమున అతడు నన్ను ఒక స్థలమునకు తీసుకొని వెళ్లి ఏ విధముగా దైవజనుడు వస్త్రములను ధరించుకోవాలి మరియు ఇతర పద్ధతులు ఏ విధముగా ఉండాలో నాకు నేర్పించాడు. మద్యము సేవించకూడదు మరియు దురాశలలో జీవించకూడదు అని బోధించే బోధకులు మొట్ట మొదటగా వీటికి దూరముగా ఉండాలి. అయితే కొందరు దూరదేశములకు వెళ్లినప్పుడు వారు బోధించిన బోధ ప్రకారముగా నడుచుకోక పోవడము చాలా బాధకరము.

వాహనములు దారిలో వేగముగా వెళ్లుచుంటాయి. వాహనములు వేగముగా వెళ్లుచున్నప్పటికి మరియు ట్రాఫిక్ శబ్దము ఎంత ఉన్నప్పటికి, ట్రాఫిక్ పోలీస్ ఆగుము అనే గుర్తును చూపినప్పుడు, అన్ని వాహనములు అక్కడికి వచ్చి నిలిచిపోతాయి. ఇక్కడ మనము ఒక పెద్దతేడాను యూనిఫామ్ ధరించుకొనిన ట్రాఫిక్ పోలీస్ మరియు యూనిఫామ్ లేని వ్యక్తికి మధ్య గమనించగలము. యూనిఫామ్ ధరించుకొనిన ట్రాఫిక్ పోలీస్ తన అధికారమును ఆగుము అను గుర్తు ద్వార చూపిస్తున్నాడు. మన ఆత్మసంబంధమైన జీవితములో, మన రక్షణ అనుభవము మనకు అధికారమును ఇస్తుంది మరియు సమస్త కీడులనుండి మనకు కాపుదలను ఇస్తుంది.

కీర్తన 18:35 ఈ విధముగా తెలియజేస్తుంది- నీ రక్షణ కేడెమును నీవు నాకందించుచున్నావు నీ కుడిచెయ్యి నన్ను ఆదుకొనెను నీ సాత్వికము నన్ను గొప్ప చేసెను. చూడుము. మనము సమాధానముగా జీవించాలంటే, మనము ప్రభువు యొక్క రక్షణ కేడెమును పట్టుకోవాలి. సమస్త ప్రమాదములు మరియు సమస్త కీడులనుండి అది మనలను రక్షించునదిగా పనిచేస్తుంది. కాబట్టి, అన్ని పరిస్థితులలో, రక్షణ మనలను ఒక కేడెముగా పనిచేస్తుంది.

మనము సాతానును మరియు లోకప్రజలను ఎదుర్కొన్నప్పుడు రక్షణ వస్త్రము (కేడెము) మనలను కాపాడుతుంది. పరిచర్యలో ఉన్న నా స్నేహితుడు నాకు ఒక నిజమైన కథను చెప్పాడు. అదేమనగా ఒక వ్యక్తి దురాత్మల గుప్పిట్లో ఉన్నాడు మరియు చెప్పశక్యముకానటువంటి బాధను అనుభవించాడు. అతడు బోజనము చేయలేక ఉండేవాడు. తన దగ్గర నుండి వెళ్లే ప్రజలపై అతడు దాడి చేశాడు. ఆ వ్యక్తిని ప్రార్థన కొరకై అతని కుటుంబము నా స్నేహితుని దగ్గరకు తీసుకొని వచ్చినది.

దేవుని సేవకుడు ప్రార్థించడము ప్రారంభము చేసినప్పుడు, అతనిలో ఉన్నటువంటి దురాత్మ చెప్పినదేమనగా- ఈ వ్యక్తి జీవముగల దేవుడైన యేసుక్రీస్తును ఆరాధించుచు ఉండెను. అయితే అతడు ఇటీవల ఈ గ్రామములో దయ్యములకు అర్పించిన బలులలో పాలుపంపులు పొందాడు. కాబట్టి, నేను అతనిలోనికి వచ్చి నివాసము చేయుచున్నాను. అతని తలిదండ్రులు అతనికి ఇమ్మానుయేలు అను నామకరణము చేశారు కావున నేను అతనిని ఎక్కువగా హానికి గురిచేయలేను. అతడు ఈ పేరును ధరించుకొనిన కారణమున, నేను అతనిని నాశనము చేయలేను. చూడుము ఇమ్మానుయేలు అను పేరు ముందు సాతాను ఎంత శక్తిలేనివాడుగా ఉన్నాడో?

కాబట్టి, మనము మన పిల్లలకు పేర్లను పెట్టేటప్పుడు చాలా జాగ్రత్త తీసుకొనవలెను. కొంతమంది తలిదండ్రులు ఆలోచన అనేది లేకుండ, పిలువడానికి కూడ చాలా కష్టముగా ఉండే పేర్లను పెట్టుదురు. మీ పిల్లలకు బైబిల్ పేర్లను పెట్టి సంతోషించుము. ఆత్మ సంబంధమైన నాయకుల పేర్లను మరియు మిషనరీల పేర్లను మీ పిల్లలకు పెట్టి వారు విజయవంతమైన జీవితము జీవించునట్లు వారిని నడిపించుము. అటువంటివి వారికి దీర్ఘాయువును మరియు మంచి గురిని వారికి అనుగ్రహిస్తాయి. ఇదిగో నేను దొంగవలె వచ్చుచున్నాను, తాను దిగంబరుడుగా సంచరించుచున్నందున జనులు తన దిసమొలను చూతురేమో అని మెలకువగా ఉండి తన వస్త్రము కాపాడు కొనువాడు ధన్యుడు (ప్రకటన... 16:16).

## 3. ప్రత్యేకమైన జీవితమే విజయవంత మైన జీవితము

కావున మీరు ప్రియులైన పిల్లలవలె దేవుని పోలి నడుచుకొనుడి. క్రీస్తు మిమ్మును ప్రేమించి, పరిమళవాసనగా ఉండుటకు మనకొరకు తన్నుతాను దేవునికి అర్పణముగాను బలిగాను అప్పగించుకొనెను.


## నెహెమ్యా బైబిల్ రెసిడెన్షియల్ కళాశాల, చెన్నై.

Chepauk & Santhoshapuram, Chennai.

ECHO OF HIS CALL (ECHO GROUP)

మీడియమ్: హింది

ATA NEHEMIAH BIBLE COLLEGE CHENNAI Regd. Candidate for Membership ★ ECHO OF HIS CALL ★ Estd.: 1969

సభ్యత్వముకొరకు రిజిస్టర్ చేసుకొన్న క్యాండిడేట్ ఏసియా థియాలజికల్ అసోసియేషన్ (ATA)
గడచిన 53 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు
అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది

**సర్టిఫికేట్ ఇన్ థియాలజీ : ఒక సంవత్సరము**

**సర్టిఫికేట్ ఇన్ థియాలజీ : రెండు సంవత్సరములు**

అర్హత: 10వ తరగతి మరియు దానిపైన
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!

**Contact : The Chairman, Nehemiah Bible College.**
10, MOHAMMED ABDULLAH 2ND STREET, BELLS ROAD, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

ఆలాగుననే మీరును ప్రేమగలిగి నడుచుకొనుడి. మీలో జారత్వమే గాని, యే విధమైన అపవిత్రతయే గాని, లోభత్వమేగాని, వీటి పేరైనను ఎత్తకూడదు, ఇదే పరిశుద్ధులకు తగినది. కృతజ్ఞతావచవమే మీరుచ్చరింప వలెనుగాని మీరు బూతులైనను, పోకిరి మాటలైనను, సరసోక్తులైనను ఉచ్చరింప కూడదు, ఇవి మీకు తగవు. వ్యభిచారియైనను, అపవిత్రుడైనను, విగ్రహారాధకుడైయున్న లోభియైనను, క్రీస్తుయొక్కయు దేవుని యొక్కయు రాజ్యమునకు హక్కుదారుడు కాడను సంగతి మీకు నిశ్చయముగా తెలియును (ఎఫెసీ...5:1-5).

కొంతమంది ప్రజలు ఈ లోకములో లోకమర్యాదను అనుసరించి జీవించుచున్నారు, అనగా వారు వారికిష్టము వచ్చినట్లు జీవించ వచ్చు మరియు మాట్లాడవచ్చును. అయితే దేవుడు తన ప్రజలు లోకమర్యాదను అనుసరించి జీవించకూడదని చెప్పాడు. లోకానుసారముగా జీవించమని లోకము మనతో చెప్పవచ్చును. అయితే మనము ప్రత్యేకమైన జీవితము జీవించడమే దేవుని చిత్తమైయున్నది. అయితే కొంతమంది క్రైస్తవులు ప్రత్యేకమైన జీవితము అనే ముసుగులో, ఇతర క్రైస్తవులతో కలువకుండ జీవించుచు మేము ప్రత్యేకముగా జీవించుచున్నామని ఇతరులకంటే ఎక్కువగా దేవుని వాక్యము తెలుసు అని చెప్పుదురు. ఇది తప్పు, లేఖనములు చెప్పు ప్రత్యేకమైన జీవితము వేరుగా ఉన్నది. క్రైస్తవులైన వారు ఒకచోట సహవాసముగా కలసియుండటము తప్పుయేమి కాదు. మనము దీనిని సరిగ్గా అర్థము చేసుకొనవలెను. ప్రత్యేకమైన జీవితము జీవించుటకు క్రిందఉన్నవాటిని మనము అనుసరించాలి.

**(ఎ). దేవుని అనుసరించుటకు**

నేటి దినములలో క్రైస్తవులు రాజకీయములలో పాలుపొందుకొనుచున్నారు. వారు అక్కడ కూడ సత్యమును అనుసరించునట్లయితే, దేవుని నామము అపవిత్రపరచబడదు. వారు దానిని ప్రజలకు సేవచేయు మార్గముగా తీసుకొందురు. అయితే అది వారి జీవితములలో మొదటి ప్రేమగా ఉండకూడదు. వారి జీవితములలో యేసు మొదటగా ఉండాలి. అయితే కొంతమంది కాపరులు కూడ రాజకీయాలలోనికి వెళ్లుచు వారి సమయమును మరియు వారి తలాంతులను వృథా చేసుకొనుచున్నారు. వారి సంఘములకు మరియు వారి కుటుంబములకు ఖర్చు పెట్టవలసిన డబ్బును రాజకీయాలకు ఖర్చు పెట్టకూడదు. దేవుని పరిచర్యకు పిలువబడిన సేవకులు రాజకీయాలలోనికి వెళ్లకూడదు.

**(బి). ఈ జీవన వ్యాపారములో చిక్కుకొనకూడదు**

నా కుమారుడా, క్రీస్తుయేసునందున్న కృపచేత బలవంతుడవు కమ్ము. క్రీస్తుయేసు యొక్క మంచి సైనికునివలె నాతో కూడ శ్రమను అనుభవించుము. సైనికుడెవడును యుద్ధమునకు పోవునప్పుడు, తన్ను దండులో చేర్చుకొనినవానిని సంతోషపెట్టవలెనని యీ జీవన వ్యాపారములో చిక్కుకొనడు. మరియు జెట్టియైనవాడు పోరాడునప్పుడు, నియమ ప్రకారము పోరాడకుంటే వానికి కిరీటము దొరకదు (2 తిమోతి 2:1,3-5). పరిచర్యకు పిలువబడినవాడు తన కుటుంబ పోషణకై పనిచేయవచ్చును. ఏది ఏమైనా అతడు రాజకీయాలలోనికి ప్రవేశించకూడదు, అలాగే సంస్థలు, వ్యాపారములు, క్లబ్బులు మొదలగు వాటిలో చేరకూడదు. ఇక్కడ చిక్కుకొనకూడదు అనే మాట చాలా ప్రాముఖ్యమైనది. ఏ సేవకుడును ఇద్దరు యజమానులను సేవింపలేడు, వాడు ఒకని ద్వేషించి ఒకని ప్రేమించును, లేక ఒకని అనుసరించి ఒకని తృణీకరించును, మీరు దేవునిని సిరిని సేవింపలేరని చెప్పెను (లూకా 16:18).

**(సి). ప్రేమ కలిగి నడుచుకొనుడి**

క్రీస్తు మిమ్మును ప్రేమించి, పరిమళవాసనగా ఉండుటకు మనకొరకు తన్ను తాను దేవునికి అర్పణముగాను బలిగాను అప్పగించుకొనెను, ఆలాగుననే మీరును ప్రేమగలిగి నడుచుకొనుడి (ఎఫెసీ.... 5:2). కొరింథీ.. 13వ అధ్యాయము పరిపూర్ణమైన ప్రేమను గురించి చెబుతుంది. ప్రేమ దీర్ఘకాలము సహించును, దయ చూపించును. ప్రేమ మత్సరపడదు, ప్రేమ డంబముగా ప్రవర్తింపదు, అది ఉప్పొంగదు, అమర్యాదగా నడువదు, స్వప్రయోజనమును విచారించుకొనదు, త్వరగా కోపపడదు, అపకారమును మనస్సులో ఉంచుకొనదు. దుర్నీతి విషయమైన సంతోషపడక సత్యమునందు సంతోషించును. అన్నిటికి తాళుకొనును, అన్నిటిని నమ్మును, అన్నిటిని నిరీక్షించును, అన్నిటిని ఓర్చును (4-7).

...... తరువాయి భాగము 9వ పేజిలో


## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్ కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద వేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in



## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విధ్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి అహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. **"ECHO OF HIS CALL EDUCATIONAL TRUST"** అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## దేవుని పనికొరకై నా పిలుపు

నేను 16-18 సంవత్సరముల యౌవనకాలములో ఉన్నప్పుడు నా అంతరంగ పురుషుని మరియు ఆలోచనలను పరిశుద్ధాత్ముడు మార్పు చేయు ప్రభావమును నేను అనుభవించాను, ఈ మార్పు వలన నా నైపుణ్యములు అనగా టైప్ రైటింగ్, షార్ట్‌హ్యాండ్ మరియు ఇంగ్లీషు అను మొదలగువాటిలో శక్తివంతమైన వ్యక్తిగా మార్పుచెందాను. ఇవన్నియు నా ప్రస్తుత పరిచర్యలో ఎంతగానో ఉపయోగకరముగా ఉన్నాయి. నేను నిజమైన దేవుని సేవకులైన రెవరెండ్. యస్. దేవదాసన్ (హెరాల్డ్ ఆఫ్ హిజ్ కమింగ్), పాస్టర్ సాధుయేసుదాను (కిరుచానవమ్ సంఘము), పాస్టర్ అబ్రాహాము (ఇండియన్ పెంతెకొస్తు సంఘము), పాస్టర్ యస్. జీవానందమ్ (మంజిచ్చి మానవ్రతిక) మరియు సహోదరి. శారా నవరోజి (చెన్నై) అను మొదలగు సేవకులను తెలుసుకొనే అవకాశమును కలిగియుంటిని. నేను వారిని గమనిస్తు వారినుండి నేర్చుకొనుటకు సామర్థ్యుడనైతిని అనగా ఆత్మసంబంధమైన సత్యము, పరిశుద్ధ జీవితము పట్ల ఆకర్షణ, కష్టపడి పనిచేయుటలో తీర్మానము, ఓర్పు, ప్రేమ, త్యాగము, దీనత్వము, లోబడుట, విధేయత, ఉపవాసము, ప్రార్థించుట మరియు దేవుని సేవించుట అను వీటినన్నిటిని నేర్చుకున్నాను.



*S. Sam Selva Raj (Age : 18)*



*Sis. Sarah Navaroji*



*Pastor Sadhu Yesudas*

నేను వారి ఆత్మ సంబంధమైన అడుగులను అనుసరించుచు ఉంటిని, పరలోకములో మనకొరకు భద్రపరచబడిన మేలులు ఈ లోకములో కూడ అనుభవించవచ్చును అని నేర్చుకున్నాను.

ఆ సమయములో రెవరెండ్. యస్. దేవదాసన్ (హెరాల్డ్ ఆఫ్ హిజ్ కమింగ్) నాకు ఒక ఉత్తరము వ్రాశాడు అదేమనగా అతనితో కలసి ప్రభువును సేవించుటకు రమ్మని ఆహ్వానించాడు. నాకు మంచి భవిష్యత్తు ఉంటుందని నేను చాలా సంతోషపడ్డాను, అయితే నా తలిదండ్రులు దాని పట్ల మౌనముగా ఉండిరి. కాబట్టి నేను నిరంతరము నా చిన్న సాక్ష్యములను పంచుకొనుచు జీవించుచుంటిని, అదే విధముగా ప్రార్థించుచు మరియు కరపత్రములు పంచుచు ఉంటిని. నేను ప్రభువునకు పూర్తిగా నన్ను నేను అప్పగించుకున్నాను మరియు ఈ సవాలును స్వీకరించుటలో నన్ను నడిపించుట కొరకు నేను వేచియుంటిని.


మార్గము తెరువబడనప్పుడు, నేను నా స్నేహితులలో కొందరి ప్రేమను పొందగలిగాను. నా ఆత్మ సంబంధమైన జీవితములో నాకు ఎదురుదెబ్బ తగిలినది. నాలో నేను దేవుని భయమును కలిగియున్నప్పటికి మరియు విశ్వాసమును కలిగియున్నప్పటికి, ఏదో ఒకటి సాధించాలి అనే కోరికను నేను కలిగియుంటిని. కాబట్టి నేను నా ఇంటిలోని కొంతభాగమును రాజకీయ ఉద్దేశములకొరకు నా స్నేహితులు ఉపయోగించుటకొరకు కేటాయించాను, జాన్, పెరుమాల్ ఆసరి, మాణికందమ్ అను నా స్నేహితులతో కలసి ప్రవేశించుటకు కోరుకున్నాను. నేను ఒక సంస్థను కూడ ప్రారంభము చేసిదానిని సోంబేరి మడమ్ ( సోమరి కాన్వెంట్) అనే పేరును పెట్టాను. ఇట్లు నా జీవితము మార్గము తప్పి ఉండెను. నా తలిదండ్రులు మరియు బందువులు ఏమి చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉండిరి. అయితే నా తల్లి నా కొరకు ఆసక్తితో ప్రార్థించుటకు ప్రారంభించినది.

ఈ పరిస్థితిలో, రెవరెండ్. యస్. దేవదానన్, 62 సంవత్సరముల వయస్సులో తెల్లని వస్త్రములు ధరించుకొని ఒక చేతిలో బైబిల్‌ను మరియు మరొక చేతిలో ఒక గొడుగును పట్టుకొని నా ఇంటిని ఒక రోజు ఉదయము దర్శించాడు. ఆ సమయములో అతడు నా ఇంటిని దర్శిస్తాడని నేను అనుకొనలేదు. అతని కార్యాలయములో నేను ఒకే ఒకసారి అతనిని చూశాను. అతనిని చూచి భయపడి నేను నా తల్లి వెనుక దాగుకొన్నాను. పాస్టర్ నా వైపు ప్రేమతో మరియు జాగ్రత్తతో నా వైపు మరియు నా గదివైపు చూచుచుండెను. తుదకు అతడు నా వైపు మరియు నా తల్లివైపు చూచుచు అతడు నాతో, దేవుడు తన పనికొరకు ఈ బాలుడిని పిలుచుచున్నాడని చెప్పెను. ఈ బాలుడైన శ్యామ్ సెల్వ రాజ్ రేపు ఉదయము 9 గంటలకు నా కార్యాలయమునకు రావాలి అని చెప్పాడు. అప్పుడు అతడు ప్రార్థించి నా ఇంటిని విడిచి వెళ్లాడు.



*Pr. S. Sam Selva Raj & Rev. S. Devadasan*

ఆ సమయము నుండి మా కుటుంబములో సంతోషము ఉండేది. మా ఇంటిని పరిమళ వాసన నింపివేసినది. ఆ రోజు, నేను నా స్నేహితులందరిని ఆహ్వానించి నా తల్లి సిద్ధపరచిన మంచి విందును వారిని ఇచ్చాను.






నేను సోమరితనము కన్వెంటును విడిచిపెట్టుచున్నట్లు చెప్పాను. నేను వారికి చివరి వీడ్కోలు పలికాను. వారు ఆశ్చర్యమునకు గురియై నాకు ఎటువంటి బదులు చెప్పకుండ నన్ను విడిచిపెట్టి వెళ్లారు.

మరుసటిరోజు నేను అతడు చెప్పినవిధముగానే రెవరెండ్ యస్. దేవదాసన్‌గారి దగ్గరకు వెళ్లాను. నేను అతని ఆత్మీయ కుమారుడను అయ్యాను మరియు అతనికి దీనమననన్నుగల సేవకుడను అయ్యాను. నేను అతని జీవితములోని ప్రతి విషయమును గమనించడమును ప్రారంభించాను మరియు నేను అతనికి సహాయము చేయు దీన సహాయకుడను అయ్యాను. అతనిని అనుసరించుచు, నేను మోకరించి ఎక్కువ సేపు ప్రార్థించడము, ఎక్కువసేపు బైబిలును బిగ్గరగా చదువడము, ధ్యానించడము మరియు ప్రభువు నాతో ఏమైతే మాట్లాడుచుండెనో దాని నంతటిని వ్రాస్తు ఉండటము ప్రారంభము చేశాను.



భవిష్యత్తులో దేవుడు నన్ను ఏ విధముగా ఉపయోగించుకుంటాడో ముందే చూచిన, రెవరెండ్. యస్. దేవదాసన్ దేవుని నీతి, పరిశుద్ధతలో నన్ను కఠినముగా పెంచాడు, అంతేకాకుండ నశించుపోవుచున్న ఆత్మలపట్ల భారము కలిగియుండునట్లు పెంచాడు. అంతేకాకుండ అతడు నమ్మకత్వము, ప్రార్థనపూర్వకమైన జీవితము మరియు దేవుని మాటలను ధ్యానించటము అను మొదలగువాటిని కూడ నేర్పించాడు. దేవుని నిష్కపటముగా ఏవిధముగా సేవించాలో, ఏది పరిశుద్ధ జీవితమో, డబ్బు లేకపోయిన దేవుని పరిచర్యలో ఏ విధముగా కష్టపడాలో అతడు నాకు చాలా తేటగా బోధించాడు. దేవుని మాట ప్రకారముగా ఆయన పరిచర్య కొరకు నిధులను ఏవిధముగా సేకరించాలో కూడ నేర్పించాడు. వాటిని అనుసరించుటను కూడ అతడు నేర్పించాడు.

************

7వ పేజి తరువాయి భాగము.....

**(డి). నీతిమంతులు పోలివారు కాకూడదు**

జారత్వము మరియు అపవిత్రత, ధనాపేక్ష అను వీటి పేరైనను పరిశుద్ధులు ఎత్తకూడదు. వీటిని గురించి మాట్లాడకూడదు, అదేవిధముగా బూతులైనను, పోకిరిమాటలైనను మరియు సరసోక్తులైనను ఉచ్చరింపకూడదు. కృతజ్ఞతా వచనమే మీరు ఉచ్చరింపవలెను. మీలో జారత్వమే గాని, యే విధమైన అపవిత్రతయే గాని, లోభత్వమే గాని, వీటి పేరైనను ఎత్తకూడదు, ఇదే పరిశుద్ధులకు తగినది. కృతజ్ఞతావచనమే మీరుచ్చరింపవలెను గాని మీరు బూతులైనను, పోకిరిమాటలైనను, సరసోక్తులైనను ఉచ్చరింప కూడదు, ఇవి మీకు తగవు (ఎఫెసీ...5 : 3,4).

**(ఇ) యేసునందు ఏ సహవాసము లేని ప్రజలు**

వ్యభిచారము, అపవిత్రత మరియు ధనాపేక్ష కలిగిన వారు దేవుని రాజ్యములో ఎంత మాత్రమును ప్రవేశించారు. కృతజ్ఞతావచనమే మీరుచ్చరింపవలెను గాని మీరు బూతులైనను, పోకిరిమాటలైనను, సరసోక్తులైనను ఉచ్చరింప కూడదు, ఇవి మీకు తగవు. వ్యభిచారియైనను, అపవిత్రుడైనను, విగ్రహారాధకుడై యున్న లోభియైనను, క్రీస్తుయొక్కయు దేవుని యొక్కయు రాజ్యమునకు హక్కుదారుడు కాడను సంగతి మీకు నిశ్చయముగా తెలియును (ఎఫెసీ...5:4,5).

దైవికత్వము కలిగిన కవి ఈ విధముగా చెప్పాడు, క్లీన్ షేవ్ లేక వెంట్రుకలు పెంచుకొనుట లేకుండుట, రద్దు చేస్తే, లోకమును ద్వేషించు వాడు. క్లీన్ షేవ్ మరియు దీర్ఘ గడ్డమును తప్పుగా చూపవద్దు. నిషేధింపబడిన వాటిలో పాలుపంచు కోకపోవడము ఎప్పటికిని మంచిది. ఈ ప్రజలు తమ పెదవులతో నన్ను ఘనపరచుదురు గాని వారి హృదయము నాకు దూరముగా ఉన్నది, మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోప దేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు (మత్తయి 15 : 8,9).

**(ఎఫ్) సజీవయాగము**

అపొస్తలుడైన పౌలు, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మన శరీరములను దేవుని సమర్పించుకొనుడని హెచ్చరించాడు. ఇట్టి సేవ మీకు యుక్తమైనది అని చెప్పాడు. మీరు ఈ లోకమర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో వరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతన మగుట వలన రూపాంతరము చెందుడి అని చెప్పాడు (రోమా 12:2). కాబట్టి లోకమర్యాదను మనము అనుసరింపక రూపాంతరము చెందాలి.

**ఏర్పరచబడ్డారు**

క్రైస్తవ్యము 2000 సంవత్సరముల నుండి భారతదేశములో ఉన్నది. అది యూరోపియన్ల ద్వార రాలేదు. అది మొదటి శతాబ్ధములో అపొస్తలుడైన తోమా ద్వార వచ్చినది. క్రైస్తవ్యము అనేది తెల్లవారి ద్వార వచ్చినది కాదు.

ఐరోపా ఖండములోని అనేక దేశాలు క్రైస్తవ దేశాలు కాక మునుపే పరిశుద్ధుడైన తోమా మన దేశమునకు వచ్చాడని జ్ఞాపకము ఉంచుకొనుము, కాబట్టి ఆ భారతీయులు అనగా ఎవరైతే తోమా నుండి వచ్చిన క్రైస్తవ్యమును అనుసరించుచు వచ్చుచున్నారో వారు దీర్ఘ చరిత్రను కలిగియున్నారు అంతేకాకుండ అనేక ఐరోపా దేశాలలోని క్రైస్తవుల కంటే ఉన్నతమైన పూర్వీకులను కలిగియున్నారు. ఇది సంభవించినందుకు మనకు చాలా గర్వకారణముగా ఉన్నది.

-డాక్టర్. రాజేంద్ర ప్రసాద్,
భారతదేశపు మొదటి రాష్ట్రపతి,
1955 డిశంబర్ 18వ తేది.

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/21-23 WPP.No.TN/PMG(CCR)/WPP-217/21-23

పూర్తిగా ఈ అనుభవములు కష్టముగా కనిపించవచ్చును అయితే ఎవరైతే ఈ అనుభవములలోనికి వస్తారో వారు ఇప్పటికిని దేవుని స్వరమును వింటారు. దేవుని గుడారము మనుష్యుల మధ్య ఉన్నది. ఆయన వారి మధ్యలోనే నివసించును. వారు ఆయన ప్రజలైయుందురు.... దేవుడు తానే వారి దేవుడైయుండి వారికి తోడైయుండును (ప్రకటన...21:3). ఈ లోకములో కూడ మనకు ఈ అనుభవము దేవుడు ఇచ్చును గాక! ఆమేన్.

************

## OUR BANK DETAILS:

### 1. Bank : State Bank of India

Branch : Triplicane, Chennai-5
Name : S. Sam Selva Raj
A/C No. : 1023 2934 679
IFSC : SBIN 00 00 249
SWIFT CODE : SBI NIN BB 455

### 2. Bank : ICICI Bank

Branch : Anna Salai, Chennai-6
Name : Echo of His Call
A/C No. : 6038 0502 2319
IFSC : ICIC 000 6038

### 3. Bank : State Bank of India

(This Account is for Tax Exemption for Indians only )

Branch : Triplicane, Chennai-5
Name : Echo of His Call Educational Trust
A/C No. : 1023 2923 805
IFSC : SBIN 00 00 249

Google Pay: 98410 71858
PayPal : SAM SELVA RAJ
*****
E.mail : sam@echoofhiscall.org

# ప్రతిధ్వనించు పిలుపు

16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.

సంవత్సరపుకాలపు చందా : రూ|| 100/- జీవితకాలపు చందా : రూ|| 2000/-

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :
**ECHO OF HIS CALL**
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/21-23
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/21-23
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"
on 6th AUGUST, 2022
If un-delivered please return to:
ECHO OF HIS CALL (TELUGU)
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No. 18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by him at **Echo of His Call Printers**, New No. 8 & 10, Old No. 18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**